నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం
13 ఫిబ్రవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు








ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ...

# అవగాహన పెంచుకోవాలి

- ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం
- ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేక కార్యక్రమాలు
- ప్రజలకు త్వరలో డిజిటల్ హెల్త్ కార్డులు
- పేదలకు నాణ్యమైన వైద్యం కోసం రూ.1618 కోట్లతో ఎయిమ్స్ నిర్మాణం
- వైద్య రంగంలో కిమ్స్‌ది ప్రత్యేక స్థానం
- అందుబాటులోకి అత్యాధునిక వైద్యసేవలు
- గుంటూరులో కిమ్స్ శిఖర ఆస్పత్రి ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు నాయుడు

**గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని, హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజ నిర్మాణమే నినాదంతో స్వర్ణాంధ్ర సాధన దిశగా అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల నిర్వాకంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనకబడిందని, ముఖ్యంగా వైద్యరంగం కుదేలైందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందించే దిశగా కసరత్తు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా 3వ పేజీలో






## కూటమి ప్రభుత్వ పాలనలో

# వ్యవస్థలన్నీ తిరోగమనం



**ఉమ్మడి గుంటూరు జిల్లా వైసీపీ నేతల సమావేశంలో మాజీ సీఎం జగన్ ధ్వజం**

**చంద్రబాబు పథకాలన్నీ మోసం, అబద్ధమే - వైసిపి పథకాలను రద్దు చేసిన సీఎంచంద్రబాబు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ముఖ్యం, లీడర్ అంటే కేడర్ కాలర్ ఎగరేసేలా ఉండాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కార్యకర్తలకు స్పష్టం చేశారు. బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లా లోని అన్ని క్యాడర్లో ఉన్న వైఎస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్పిటిసి, మండల అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ తో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఉన్న కూటమి ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాబోయేది జగన్ 2.0 పాలనే అని నేతల.కు. మనోధైర్యం కల్పించారు.చంద్రబాబుకు ప్రతి కార్యకర్త తరపున చెబుతున్నాను. చట్టవిరుద్ధంగా అన్యాయాలు చేస్తే వదిలిపెట్టేది లేదు. ప్రతి కార్యకర్తకు జగన్ పెద్దన్నగా తోడుగా ఉంటాడని. చెప్పారు. ప్రతిపక్షంలో కష్టాలు, కేసులు సహజం. చీకటి తర్వాత వెలుగు వస్తుంది, స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందన్నారు. ప్రజాస్వామ్యం గెలవాలి, ఇదే వైయస్సార్సీపీ సిద్ధాంతం, మీరు, మేము అందరం

మిగతా 3వ పేజీలో

# సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేసిన మన్నవ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరులో నూతనంగా ఏర్పాటు చేసిన కిమ్స్ హాస్పిటల్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి గుంటూరు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి హెలిపాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కిమ్స్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మన్నవ మోహనకృష్ణ, పలువురు తేదేపా నాయకులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు మంగళదాస్ నగర్ లోని కిమ్స్ శిఖర హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవిని చంద్రబాబు నాయుడు ఆప్యాయంగా పలకరించారు. అనంతరం హాస్పటల్ ప్రారంభోత్సవంలో గళ్ళా మాధవి పాల్గొన్నారు.

**సమ్మక్క సారక్క దేవస్థానంలో ప్రత్యేక పూజలు**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 28వ డివిజన్ సీతమ్మ కాలనీలో ఉన్న సమ్మక్క – సారక్క దేవస్థానంలో ఎమ్మెల్యే గళ్ళ మాధవి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ సమ్మక్క సారక్కల కృప మన అందరిపై ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే గళ్ళ మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పారావు యాదవ్ (ఏపీ యాదవ్), మామిడి రామారావు, కసుకుర్తి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళాలో పుణ్య స్నానం ఆచరించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి..



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్ రాజ్లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు హాజరై బుధవారం పవిత్ర త్రివేణి సంఘంలో పవిత్ర స్నానం ఆచరించారు. అనంతరం అక్కడ ఘాట్లలో ప్రత్యేక పూజలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, నిరుపేదల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రజా ప్రభుత్వం పాటుపడేందుకు మరింత శక్తిని ప్రసాదించాలని ఆ దేవదేవుని ప్రార్థించారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూజలు చేశారు. మహా కుంభమేళా పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. కుంభమేళాలో పుణ్య స్నానాలను ఆచరించేందుకు దేశవ్యాప్తంగా తరలివస్తున్న కోట్లాదిమంది భక్తులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని ఆయన కొనియాడారు.

# శ్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు : కమిషనర్



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** షబ్ ఈ బరాత్ పండుగ సందర్భంగా ముస్లిం శ్మశాన వాటికల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్, ప్రజారోగ్యాధికారులను ఆదేశించారు. బుధవారం సంగడగుంటలోని ముస్లిం శ్మశానవాటికను పరిశీలించిన కమిషనర్ తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గురువారం షబ్ ఈ బరాత్ పండుగ సందర్భంగా నగర పాలక సంస్థ పరిధిలోని ముస్లిం శ్మశాన వాటికల్లో మౌలిక వసతులైన త్రాగు నీరు, పారిశుధ్యం, షామియాన, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ టి.వెంకటకృష్ణయ్య, యస్.ఈ నాగమల్లేశ్వరావు, సి.యం.ఓ.హెచ్ డాక్టర్ అమృతం, ఈ.ఈ సుందర రామి రెడ్డి, ఎ.డి.హెచ్ శ్రీనివాస్, డి.సి.పి సూరజ్ కుమార్, ఆర్.ఓ సాదిక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో విజ్ఞాన్ విద్యార్థుల ప్రభంజనం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

2025 జనవరి నెలలో జరిగిన జాతీయ స్థాయి ఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త జి.శ్రీకూర్మనాథ్ తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని ఇంటర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులతో ఆయన అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్ విద్య సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ 2025 జనవరిఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన వై. విష్ణు కార్తీక్ (99.45), ఆర్. శ్రీకాంత్ ( 98.38), కె విష్ణువర్ధన్ ( 96.78), ఎస్. ప్రేమ్ కుమార్ (96.33), ఎస్ డీ అర్షాద్ (96.29), బాషా ( 96.13), ఉమేష్ నారాయణ్ ( 95.92), వీ. కౌశిక్ ( 93.47), గౌతం రెడ్డి (93.28), నాగ జస్వంత్ (91.18), అవినాష్ (91.08), ఉమేష్ చౌదరి( 90.50), రిక్విత్ (90.03) పర్సంటైల్తో ప్రభంజనం



సృష్టించారని పేర్కొన్నారు. ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన 25 శాతం మంది విద్యార్థులు 90 శాతంకు పైగా పర్సంటైల్ సాధించారని వెల్లడించారు. సాధారణ విద్యార్థులతో తాము ఈ అసాధారణ ఫలితాలు సాధించామని తెలిపారు. పోటీ పరీక్షల కోసం తాము ఇస్తున్న ప్రత్యేక శిక్షణల ఫలితంగానే తమ విద్యార్థులు జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటగలుగుతున్నారని పేర్కొన్నారు. ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తాచాటేందుకు వీలుగా కాలేజీలో విద్యార్థులకు 30కి పైగా మాక్ టెస్టులు నిర్వహించామని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, ప్రిన్సిపాల్ జె. మోహన్ రావు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# రాయవరం, కొత్తపల్లి గ్రామాలలో లెదర్ పార్క్ స్థల పరిశీలన

**మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మాచర్ల మండలం రాయవరం, కొత్తపల్లి గ్రామాలలో లెదర్ పార్క్ నిర్మాణం కొరకు ప్రభుత్వం ఏపీఐఐసీకి గతంలో భూమి కేటాయించారు. సదరు భూములను పరిశీలించడానికి కొరియా దేశం నుండి నిపుణుల బృందం బుధవారం మాచర్ల మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారి మురళీకృష్ణ, మాచర్ల ఎమ్మార్వో బి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏపీఐఐసీ కి లెదర్ పార్క్ నిర్మాణం కొరకు భూమి కేటాయించిందని ఆ వివరాలు కొత్తపల్లి గ్రామంలో సర్వే నంబర్ 67/5 లో 450 ఎకరాల భూమి, రాయవరం గ్రామంలో సర్వే నంబర్ 795/3 లో 151 ఎకరాల భూమి కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొరియా దేశ బృందం తో పాటు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ సుధాకర్, ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.



# ఆరోగ్యవంతమైన సమాజం కోసమే మారథాన్, వాకథాన్ : కస్టమ్స్ కమిషనర్

**గుంటూరు,మేజర్ న్యూస్ :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు మారథాన్, వాకథాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎ.పి కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు. ఇంటర్నేషనల్ 'కస్టమ్స్ డే' సందర్భంగా బుధవారం పి.డబ్ల్యు.డి గ్రౌండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన మారథాన్, వాకథాన్ కార్యక్రమాలకు కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం అన్ని శాఖల కేంద్ర ఉద్యోగులను ఏకం చేయడమే మారథాన్, వాకథాన్ ల ముఖ్య ఉద్దేశమన్నారు. పని ఒత్తిడి గల ఉద్యోగులు ఆరోగ్యకరమైన భవిష్యత్ లోకి అడుగుపెట్టడానికి పరుగు, నడకలు దివ్యఔషధం అన్నారు. ఇవి అందరి జీవితాలలో భాగం కావాలన్నారు. ప్రపంచ వాణిజ్యాన్ని సులభతరం చేయడంలో కస్టమ్స్ పోషించిన పాత్రను నొక్కి



చెప్పడానికి,ప్రభుత్వ అధికారులలో ఆరోగ్యం, శ్రేయస్సు, సహకారాన్ని ప్రోత్సహించడంలో ఒక అడుగు ముందుకు వేయడానికి ఈ కార్యక్రమం ఇక అద్భుతమైన అవకాశంగా భావిస్తున్నామన్నారు. బి.ఎస్.ఎన్.ఎల్ అధికారి ఎం.శేషాచలం మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఐక్యత, ఫిట్ నెస్ వేడుకల స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందన్నారు. రీజినల్ పాస్ పోర్ట్ అధికారి శివహర్ష మాట్లాడుతూ..ఇది ఆరోగ్యాన్ని, ఆయుష్షును పెంచుకొనే గొప్ప ఉద్యమం అన్నారు. దీనిపై తమ కార్యాలయంలో ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. పరుగు, నడక పోటీలలో కస్టమ్స్ ఉద్యోగులే కాకుండా, సెంట్రల్ జి.ఎస్.టి, పాస్ పోర్ట్, కాగ్, పోస్టల్, ఆదాయపు పన్ను, ఆర్.పి.ఎఫ్, సి.పి.డబ్ల్యు.డి, బి.ఎస్. ఎన్.ఎల్ వంటి 25 శాఖలకు చెందిన దాదాపు 300 ఉద్యోగులు హాజరై, తమ ఐక్యత, ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన విజయవాడ రన్నర్స్, యోధ పెడ్లర్స్, ఐ.టి.సి., గుంటూరు ట్రెక్కింగ్ కింగ్స్, బెజవాడ బ్యాక్ ప్యాకర్స్, జిల్లా పరిపాలన, కార్పొరేషన్, పోలీసు తదితర శాఖలకు, వివిధ సంస్థలకు కస్టమ్స్ అడిషనల్ కమిషనర్ కాకరాల ప్రశాంత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

**పరుగు పోటీలలో విజేతలైన ఉద్యోగులు..**

35 సంవత్సరాలలోపు కేటగిరిలో ప్రథమ స్థానం వి.ఎస్. గుర్జర్ (ఆర్.పి.ఎఫ్), 35–50 ఏళ్ల మధ్య కేటగిరిలో ప్రథమ స్థానం యార్లగడ్డ లక్ష్మయ్య (పోస్టల్), 50 ఏళ్ల పైబడిన కేటగిరి ప్రథమ స్థానం రామయ్య (ఎయిర్ పోర్ట్ అథారిటీ) ఎంపికైనట్లు కస్టమ్స్ అడిషనల్ కమిషనర్ కాకరాల ప్రశాంత్ కుమార్ తెలిపారు.

# సీఎం చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన రావిపాటి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ "ద్వారా ఎపి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో విదేశాలకు వలసలు పోకుండా తలెత్తుకు జీవించేలా వెలుగులు నింపే సామర్థ్యం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు కే సాధ్యమని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంటూరు వచ్చే సందరర్భంగా బుధవారం హెలి ప్యాడ్ వద్ద ఆయనను శాసనస భ్యులతో మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు



రావిపాటి సాయి కృష్ణ ఆకాంక్షించారు. గుంటూరులో శిఖర హాస్పిటల్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూలి త్వరలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న "పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ "ద్వారా ఎపి యువతకు ప్రభుత్వ ప్రోత్సాహకాలతో ప్రైవేట్ భాగస్వా మ్యంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలతో విదేశాలకు వలసలు పోకుండా స్వదేశంలోనే తలెత్తుకు జీవించేలా వెలుగులు నింపే సామర్థ్యం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమని చెప్పారు.20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువ నేత ఐటి విద్యా మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు.

# కూటమితోనే డీఎస్సీ కల సాకారం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటిని గెలిపిద్దాం
- భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దాం
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విజనరీ ఉన్న నాయకులను ఎన్నుకోవడం ద్వారా మనతోపాటు పిల్లల భవిష్యత్తు కూడా ఉజ్వలంగా మారుతుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరులోని జైన్ పాఠశాలలో ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే సమావేశం అయ్యారు. కృష్ణా, గుంటూరు జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజాను కూటమి ప్రభుత్వం బలపరిచిందని, సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన తీర్పును మరోసారి రిపీట్ చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే ఒక్కొక్కరితో విడివిడిగా మాట్లాడారు. గత ప్రభుత్వంలో వారు పడిన ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మరో మూడు నెలల్లో డీఎస్సీ నియామకాలకు చర్యలు చేపడుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ పేరిట ఉపాధ్యాయులను మోసగించారని గుర్తు చేశారు. కేవలం ఎనిమిది నెలల కాలంలోనే నవ్యాంధ్ర అభివృద్ధి కనీవినీ ఎరుగని రీతిలో చేపట్టామని వివరించారు. దీనిని కొనసాగించేందుకు పట్టభద్రులంతా విద్యావేత్త ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. గుంటూరు జిల్లాలో సమస్యలు ఆలపాటి రాజాకు సవివరంగా తెలుసునని అన్నారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కేంద్రం నుంచి కూడా ప్రశంసలు అందుతున్నాయని వివరించారు. రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే డీఎస్సీ పోస్టుల భర్తీ ద్వారా సరిపడా ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైన్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ మున్నా, కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు చిన్న బుజ్జి, క్లస్టర్ చల్లా ఆంజనేయ ప్రసాద్, వాకా వీరారెడ్డి, లక్ష్మణరావు, బాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి







(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. గుంటూరులో కిమ్స్ శిఖర ఆస్పత్రి ప్రారంభోత్సవానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ మంగళగిరి ఎయిమ్స్‌కు చుక్క నీరివ్వలేని వారు మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్ర విజన్ 2047తో 15% వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకుని ముందుకెళ్తున్నామన్నారు.

**వైద్యరంగంలో కిమ్స్‌ది ప్రత్యేక స్థానం**

‘2000 సంవత్సరంలో నెల్లూరులో నేను కిమ్స్ ను ప్రారంభించాను. కిమ్స్ వ్యవస్థాపకులు బొల్లినేని భాస్కరరావు ఎదిగిన తీరు స్ఫూర్తి దాయకం. 25 ఏళ్లలో 5 వేల పడకలకు ఆసుపత్రులను విస్తరించారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళలో కిమ్స్ సేవలు అందుతున్నాయి. నెల్లూరు, రాజమండ్రి, విశాఖ, శ్రీకాకుళం, ఒంగోలు, అనంతపురం, కర్నూలులో కిమ్స్ ఏర్పాటు చేశారు. అలాగే రూ.25 వేల కోట్ల మార్కెట్ షేరు సాధించారు. చెప్పిన మాటలు చేసి చూపిస్తేనే విశ్వసనీయత వస్తుందనడానికి కిమ్స్ భాస్కర రావు ఉదాహరణ. నేడు హెల్త్ కేర్‌లో దేశంలోనే కిమ్స్ మంచి చైన్‌గా తయారైంది. క్రమశిక్షణతో బొల్లినేని ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకం. ఆస్పత్రిలో ప్రతి ఒక్కరికీ షేర్ ఇచ్చారు. 10 వేలమంది కిమ్స్‌లో పెట్టుబడులు పెట్టారు. సంస్థ బాగుండాలంటే అందులో పనిచేసే వ్యక్తుల భాగస్వామ్యం కూడా అవసరమే. తనతో పనిచేసే సిబ్బందిని కలుపుకుని ముందుకెళ్లబట్టే కిమ్స్ ప్రతిష్టాత్మకంగా మారింది. అధునాతన సాంకేతికతో కార్డియాక్, ఆంకాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, అవయవ మార్పిడి సహా 25 సూపర్ స్పెషాలిటీ సేవలు అందిస్తున్నారు. మోకాలి మార్పిడి కోసం రోబోటిక్ సిస్టమ్ అందుబాటులోకి తెచ్చారు. అదనపు రేడియేషన్ ప్రమాదం లేకుండా మెడికల్ టెక్నాలజీ తెచ్చారు’ అని సీఎం అన్నారు.

**ఆరోగ్యంపై అవగాహన పెరగాలి**

‘ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన పెరగాలి. జీవనశైలి మార్చుకోగలిగితే డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. 1985లో గుండె ఆపరేషన్ కోసం మా మామ ఎన్టీఆర్ అమెరికా వెళ్లారు. మా అత్త బసవతారకం క్యాన్సర్‌తో చనిపోయారు. క్యాన్సర్ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో బసవతారకం పేరుతో క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేశారు. నందమూరి బాలకృష్ణ బసవతారకం ఆస్పత్రిని సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. రాబోయే రోజుల్లో డేటా కూడా చాలా ముఖ్యంగా మారుతోంది. మన దగ్గర ఎన్ని కోట్లు ఉన్నాయన్నకాదు ఎంత డేటా ఉందనేది ముఖ్యం. దేశంలో ఎవరి దగ్గర లేని డేటా కిమ్స్ దగ్గర ఉంది. రాబోయే రోజుల్లో డేటానే ప్రపంచాన్ని ఏలబోతోంది. భవిష్యత్‌లో వైద్య రంగంలో డేటా కింగ్‌గా కిమ్స్ భాస్కరరావు మారబోతున్నారు. భారతీయులు అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టించబోతున్నారు.. ఆయుష్మాన్ భారత్‌లో మేము భాగస్వాములమయ్యాము. రోగులకు డిజిటల్ హెల్త్ కార్డులిచ్చి మెరుగైన సేవలు అందిస్తాము. రాష్ట్రంలో 90 శాతం వ్యాధులు ఎలాంటివి వస్తున్నాయి, వాటిని నివారణకు ఏం చేయాలనే దానిపై దృష్టి పెడుతున్నాం. ఈ క్రమంలోనే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాము. ఇందులో ఏపీని నెంబర్ వన్ చేస్తాం. ప్రధాని పిలుపుతో ఏపీని గ్రీన్ ఎనర్జీకి కేంద్రంగా మార్చబోతున్నాము. ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తున్నాం. పట్టణాలు పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాము.

**సుస్థిర పాలనతోనే అభివృద్ధి**

‘ప్రతి ఒక్క కుటుంబంలో ఐటీ వ్యక్తి ఉండాలని 1995లోనే చెప్పాను. నా పిలుపును ఎందరో స్ఫూర్తిగా తీసుకున్నారు. నేడు ప్రపంచంలోనే ఎక్కువ ఆదాయం సంపాదించే వారిలో మన భారతీయులు ముందుతున్నారు. వీరిలో ఏపీ పౌరులకే ఎక్కువ ఆదాయం వస్తోంది. నాడు నేను ఐటీ...నేడు ఏఐని ప్రమోట్ చేస్తున్నాను. ప్రతి ఒక్కరూ ఏఐ ఉపయోగించుకోవాలి. ప్రపంచాన్ని ఏఐనే శాసించబోతోంది. సమర్థవంతమైన నాయకుడు, సుస్థిర పాలన ఉన్న చోటే సంక్షేమం, అభివృద్ధి జరగుతాయి. అది మన ప్రధాని నరేంద్రమోదీ చేతల్లో చూపించారు. 2004లోనూ టీడీపీ అధికారంలోకి వచ్చి ఉండుంటే ఏపీ అగ్రభాగాన ఉండేది. 2019లో గెలిచినా ఇంతటి విధ్వంసం జరిగేది కాదు. విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి కేంద్రం ఎయిమ్స్ కేటాయించింది. రూ.300 కోట్ల విలువ చేసే 183 ఎకరాల భూమిని ఎయిమ్స్‌కి కేటాయించాను. దేశంలో ఎక్కడా వాతావరణం మంగళగిరి ఎయిమ్స్‌కి ఉంది. కేంద్రం రూ.1618 కోట్ల వ్యయంతో 960 బెడ్లతో ఆస్పత్రిని నిర్మించింది. ఆస్పత్రిలో నీళ్లు లేక 600 టిప్పర్స్ తో నీళ్లు తెప్పిస్తున్నామని ఎయిమ్స్ డైరెక్టర్ నాకు చెప్పారు. పక్కనే కృష్ణా నది ఉన్నా ఎయిమ్స్‌కి నీరు ఇవ్వలేదంటే గత పాలకులను ఏమనాలి? అది ప్రభుత్వమా? ప్రాధాన్యతలు తెలియని వ్యక్తులు పాలన చేస్తే ఎలా ఉంటుందో చూశాం.

**పీ4 విధానంతో పేదరిక నిర్మాలన**

ఉగాది రోజున పీ4 ప్రారంభిస్తున్నాము. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. సంపద పెరిగింది. ఆర్థిక సంస్కరణలపై ఎక్కువగా మట్లాడి ప్రమోట్ చేశా. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్టనర్ షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలకు అడుగులు వేస్తాం. సంపద సృష్టించి పేదలకు అందిస్తాము. పెన్షన్ ఇచ్చినా, అన్నా క్యాంటీన్‌లో భోజనం పెట్టినా పేదల కోసమే. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందిస్తున్నాం.’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలనలో

# వ్యవస్థలన్నీ తిరోగమనం

(మొదటి పేజీ తరువాయి)



కలిసి తోడుగా నిలబడాలి, ఈ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపే పరిస్థితి రావాలని కార్యకర్తలకు వైస్ జగన్ దిశా నిర్దేశం చేశారు.

**మనది చరిత్ర మార్చిన పాలన**

బడ్జెట్‌తో పాటే సంక్షేమ క్యాలండర్ అందించిన ప్రభుత్వం మనది కోవిడ్ లాంటి విపత్తులోనూ ప్రజలకు మేలే చేశాం. ప్రజలకు మంచి చేసేందుకు సాకులు వెదుక్కోలేదు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం, అదే సమయంలో కనీవినీ ఎరగని అభివృద్ధి చేశాం, ప్రభుత్వ బడులలో నో వెకెన్సీ బోర్డులు మన పాలనకు నిదర్శనం. వైద్యంలోనూ ఊహకందని మార్పులు చేశాం, తొలిసారిగా విలేజ్ క్లినిక్కులు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు, రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పరిధి పెంచాం, రైతును చేయి పట్టుకుని నడిపించేలా ఆర్బీకేలు, ప్రజలకు అన్ని విధాలుగా మేలు చేశాం, స్కాములు తప్ప పాలన లేని ప్రభుత్వమిది, దోచుకోవడం, పంచుకోవడం కూటమి నేతల లక్ష్యం, ఎక్కడ చూసినా మద్యం, ఇసుక స్కాములే కనిపిస్తున్నాయి, బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ, హామీలు అమలు కోసం ప్రశ్నిస్తే కేసులు నమోదు, మోసాలు చేసిన బాబు పరిస్థితి పాతాళానికే. అని హెచ్చరించారు. లోబడ్జెట్ తో పాటే సంక్షేమ క్యాలండర్ని. అందించామని జగన్ చెప్పారు. చెప్పిన తేదీకి బటన్ నొక్కి నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన చరిత్ర రాష్ట్ర చరిత్రలోనే కాకుండా దేశ చరిత్రలోనే మన పార్టీ హయాంలోనే జరిగింది. హామీల అమలుతో పాటు అభివృద్ధి చేశామని చెప్పారు ప్రభుత్వ బడుల రూపురేఖలు మారాయి. నాడు నేడు అనే ఉజ్వల కార్యక్రమం ప్రభుత్వ బడులలో మొదలైంది. ప్రభుత్వ బడులన్నీ ఇంగ్లిష మీడియం, సీబీఎస్ఈ ప్రవేశపెట్టామన్నారు. ఒకవైపు తల్లులను ప్రోత్సహిస్తూ అమ్మఒడి ఇస్తూ.. మరోవైపు ఆ పిల్లలు పోటీ ప్రపంచంతో నిలబడి చదువులు కోసం అప్పులు పాలయ్యే పరిస్థితి రాకుండా చేశామన్నారు. వైద్యంలోనూ ఊహకందని మార్పులు తీసుకొచ్చినట్టు చెప్పారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా ఏకంగా 17 మెడికల్ కాలేజీలను మన హయాంలోనే కట్టడం ప్రారంభించాం. అను స్పష్టం చేశారు. రైతును చేయి పట్టుకుని నడిపించేలా ఆర్బీకేలు. వ్యవసాయ రంగంలో రైతుల ఇంటి వద్దనే ఆర్బీకే ఏర్పాటు చేశాం. నేడు కూటమి పాలనలో ప్రభుత్వ వ్యవస్థలన్నీ. తిరోగమన బాట పట్టాయన్నారు. వైయస్సార్సీపీలో ఇచ్చిన ప్రతి పథకాన్ని రద్దు చేశారు. చంద్రబాబు చేస్తామన్న ప్రతి పథకం మోసం, అబద్ధం. కేవలం 9 నెలల కాలంలోనే కనిపిస్తున్న మోసాలని. ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ముఖ్యం అన్నారు. చంద్రబాబు మాదిరి ఎన్నికల్లో అబద్ధాలు చెప్పకపోవడం వల్లే ఓడిపోయామన్నారు. కార్యక్తలకు పెద్దన్నగా ఉంటానని హామీ ఇచ్చారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

**తెనాలి, మేజర్ న్యూస్ :** బహిరంగా ప్రదేశాల్లో మద్యం సేవించేవారిపై చట్టపర చర్యలు తప్పదని టూ టౌన్ సీఐ రాములు నాయక్ స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించుతున్న 14 మందితో పాటు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురును అదుపులోకి తీసుకుని కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచినట్లు ఆయన బుధవారం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఒకొక్కరికి రూ. 10 వేల జరిమానా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారికి రూ. 1000 చొప్పున న్యాయమూర్తి జరిమానా విధించినట్లు చెప్పారు.

## ఆరోపణలకు తహశీల్దార్ ఖండన



**తెనాలి, మేజర్ న్యూస్ :** భూ వివాదంలో తనపై వచ్చిన ఆరోపణ లను తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ తీవ్రంగా ఖండించారు. తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓ ప్రైవేట్ యూట్యూబ్ ఛానల్ లో తనపై అసత్య ఆరోపణలతో కథనం వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. రూరల్ గ్రామం గుడివాడ రైతుకు సంబంధించిన భూవివాదం కొన్నేళ్లుగా కొనసాగుతున్నదని తెలిపారు. భూమి మ్యుటేషన్ కు సంబంధించి నిబంధనలకు అనుగుణంగా దానిని సవరించడం జరిగిందని అన్నారు. అయితే కోర్టు వివాదం కూడా ఉన్న నేపథ్యంలో మాత్రమే పాస్ పుస్తకం జారీ అయ్యేవిధంగా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ఓ వర్గం నుంచి ముడుపులు తీసుకున్నట్లు వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. దానికి సంబందించిన రెవెన్యూ రికార్డులను మీడియాకు చూపించి వివరించారు. అసత్య ఆరోపణలను ప్రజలు నమ్మకూడదని కోరారు. తను బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇప్పటి వరకూ 12 వేల పై చీలుకు సమస్యలను పరిష్కరించినట్లు వెల్లడించారు.

# కౌలు రైతులకు న్యాయం చేయండి

## - సిపిఐ కార్యదర్శి దేవిద్రాజు



**పెదకాకాని మేజర్ న్యూస్ :**

రాష్ట్ర కౌవులు రైతు సంఘం ఆధ్వర్యంలో ఈరోజు పెదకాకాని తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమమునకు పెదకాకాని సిపిఐ కార్యదర్శి పాటిబండ్ల దేవిద్రాజు అధ్యక్షత వహించగా కౌలు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి పి జగన్నాథం మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో  కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారన్నారు. అన్ని పంటల్లోనూ అన్ని ప్రాంతాల్లోనూ కౌలు వ్యవసాయం రోజురోజుకు విస్తరిస్తుందన్నారు.వాణిజ్య పంటలు ఆహార పంటలు అపరాలు, ఉద్యాన మరియు కూరగాయలు తదితర పంటలు పండిస్తున్న  కౌలు రైతులకు మాత్రం ప్రభుత్వం నుండి ఎటువంటి పథకాలు బ్యాంకు రుణాలు  అందటం లేదన్నారు.  పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు అందించాలని బ్యాంకుల్లో రైతుల ప్రమేయం లేకుండా రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ (బుజ్జి) మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి రామిశెట్టి శ్రీనివాసరావు బొట్టు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గ్రామస్తుల సహకారంతో ఉర్దూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి

### - ఉర్దూ డి ఐ ఎం.డి. ఖాసిం



**గుంటూరు మేజర్ న్యూస్ :**

గుంటూరు జిల్లా పొన్నూరు మండలం పెద్ద ఇటుకంపాడు, గ్రామాలలోని మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎం.డి. ఖాసిం బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఇటువంపాడు ప్రధానోపాధ్యాయిని నూర్జహాన్‌కు విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంచాల న్నారు. గ్రామస్తుల సహకారంతో ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పొన్నూరు గాజులపాలెంలోని స్పెషల్ మున్సిపల్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. రానున్న ఎఫ్.ఏ-4 పరీక్షలకు సిలబస్ పూర్తి చేసి విద్యార్థులను సంసిద్ధం చేయాలని అన్నారు. 42 మంది విద్యార్థులకు గాను 39 మంది హాజరైన అందరూ నూరు శాతం మధ్యాహ్న భోజనం చేయడం చూసి ప్రధానోపాధ్యాయుడిని అభినందించారు. ఉర్దూ పాఠశాలలకు మంచి భవిష్యత్తు ఉందని కాబట్టి ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి అందరు కృషి చేయాలని అన్నారు.

# లెదర్ పార్క్ స్థల పరిశీలన చేసిన కొరియన్ బృందం





**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు  జీవీ ఆంజనేయులు  సారథ్యంలో వినుకొండకు పరిశ్రమలు తెచ్చి వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. దీనిలో భాగంగా వినుకొండ మండలం వెంకుపాలెం వద్ద సర్వేనెంబర్ 1లో 98.20 ఎకరాల భూమి లెదర్ పార్క్ APIICకి కేటాయించారు. రీబక్, పుమా, నైక్ లాంటి ప్రముఖ కంపెనీల లెదర్ పరిశ్రమలు ఏర్పాటుకు బుధవారం జిల్లా అధికారుల ఆధ్వర్యంలో కొరియన్ బృందం స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. బృందంతో మాజీ ఎమ్మెల్యే మక్కెన  మల్లికార్జునరావు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, బిజెపి నాయకులు లెనిన్ జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్  ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడులో మల్లవోలు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంకు ప్రత్యేకత

## కళ్యాణ మండపంకి ప్రహరీ గోడ, పైన పిట్టగోడ నిర్మిస్తా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు





**మాచవరం, మేజర్ న్యూస్**

పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, మాచవరం మండలం, మల్లవోలు  గ్రామంలో బుధవారం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి 39 వ వార్షిక కళ్యాణం ,తిరుణాల జరుగుతున్న నేపథ్యంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు హాజరయ్యారు. ఆయనను మల్లవోలు గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. మల్లవోలు గ్రామ జండా చెట్టు సెంటర్ నుండి నరసింహస్వామి గుడి వరకు తీన్మార్ వాయిద్యాలతో వందల మంది జన సమూహంతో తీసుకెళ్లారు. నరసింహస్వామి గుడి ప్రాంగణముకు చేరుకున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును ఆలయ ప్రధాన పూజారి పూలమాల వేసి ఆహ్వానించారు. తదుపరి శాసనసభ్యులు శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాటాడుతూ పల్నాడులోనే మల్లవోలు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ఒక ప్రత్యేకత కలిగిన దేవాలయం అని ఆయన అన్నారు. కోరిన కోరికలు తీర్చే దేవుడు శ్రీ లక్ష్మీనరసింహస్వామి అని తెలియజేశారు. అదేవిధంగా గత తెలుగు దేశం ప్రభుత్వంలో నరసింహ స్వామి కళ్యాణ మండపాన్ని శంకుస్థాపన చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ఉగ్ర నరసింహస్వామి గుడికి సిసి రోడ్డు శంకుస్థాపన చేశారు.  నరసింహస్వామి కళ్యాణ మండపానికి చుట్టూ ప్రహరీ గోడ మరియు స్లాబ్ పైన పిట్టగోడకు నిధులు ఇప్పిస్తానని వాగ్దానం చేశారు. నరసింహ స్వామి గుడికి డెవలప్మెంట్ కోసం తెలుగుదేశం పార్టీ, నేను ఎప్పుడు అండగా ఉంటుందని గురజాల శాసనసభ్యులు శ్రీనివాసరావు అన్నారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మల్లువోలు గ్రామ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జక్క వాసు, బేతంచర్ల రామయ్య గ్రామ కన్వీనర్, చింతల వెంకట నరసయ్య మాజీ ఎంపీటీసీ , తుమ్మలచెరువు గోపాల్ రావు యూనిట్ ఇంచార్జ్, గరికపాటి కామేశ్వరరావు బూత్ ఇన్చార్జి నార్ల నరసింహారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తుమ్మలచెరువు బ్రహ్మయ్య మాజీ కన్వీనర్, పాశం మహేష్ , మాచవరం మాజీ ఎంపీటీసీ చల్లపల్లి నరసింహారావు,మండల తెలుగు యువత అధ్యక్షులు షేక్ అస్సాన్వలి,మాచవరం మండలం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి, అరవ చంద్రయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బేరి శెట్టి శివ నారాయణ డిసి వైస్ చైర్మన్, కూటమి నాయకులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు రిజిస్ట్రీ  తప్పనిసరి నమోదు చేయాలి

## మండల వ్యవసాయాధికారిణి పి.సంధ్యారాణి



**పెదకాకాని మేజర్ న్యూస్ :**

ప్రతి రైతు 14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి పి సంధ్యారాణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనమర్లపూడి గ్రామంలో మండల వ్యవసాయాధికారిణి  అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి రైతు రిజిస్ట్రీ చేసుకోవడం వలన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ రాయితీల పెట్టుబడి, ఎరువుల రాయితీలు, పంటల బీమా, పంటలకు కనీసం మద్దతు ధర, పంట రుణాలు, వివిధ అనుబంధ శాఖల సేవలకు ఉపయోగ పడుతుందన్నారు.

పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ లేదా 1-బి ఆధార్ జిరాక్స్, ఆధార్ కు లింక్ అయినా ఫోన్ నెంబర్ తీసుకొచ్చి రైతు సేవాకాంద్రాల వద్ద అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను కలిసి చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఆర్.వి శివాజీ, ఎస్ వెంకట శివరాములు,విఏఏలు వై.గోపి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలి

### రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితంగా పాటించాలని మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ అన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకానిలో రూరల్ ఎస్ఐ వెంకట్ తన సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ వెంకట్ మాట్లాడుతూ యువకులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ప్రభుత్వం ప్రజల రక్షణ కోసమే చట్టాలు రూపొందించిందని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సెల్ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలను అతివేగంగా నడపరాదని, అలా నడిపిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిబంధనలు పాటించని వాహనదారుల వద్ద నుంచి రూ.2535లు జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు.

## మార్చి ఎనిమిదో తారీకు వినుకొండలో జరగనున్న లోక్ అదాలత్

**వినుకొండ మేజర్ న్యూస్**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశముల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి పర్యవేక్షణలో వినుకొండ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు మార్చి 8 వ తారీఖున జాతీయ లోక్ అదాలత్ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు వినుకొండ లోక్ అదాలత్ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు న్యాయమూర్తి M. మహతి తెలిపారు. ఈ లోక్ అదాలత్ నందు రాజీ పడదగిన సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, రెవెన్యూ కేసులు, బ్యాంక్ వివాదాలు, కుటుంబ తగాదాలు, మనోవర్తి వివాదాలు, పట్టి కేసులు మరియు ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించనున్నట్లుగా న్యాయమూర్తి తెలిపారు. పై కేసులుకు సంబంధించిన కక్షిదారులు ఎవరైనా రాజీమార్గంలో పరిష్కరించ దలిచిన వారు మండల న్యాయ సేవాధికార సంస్థ , జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు భవనములు, వినుకొండ నందు నేరుగా వారిని సంప్రదించాలని న్యాయమూర్తి తెలిపారు.

## కెఎల్ యులో క్యాన్సర్ పై అవగాహనా సదస్సు



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

ఎన్సిసి 10 ఆంధ్రా బెటాలియన్ అద్వర్యంలో కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, పిసిఒడి (పాలిసిస్టిక్ ఓవేరియన్ డిసీజ్) వంటి అంశాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్టర్ రమేష్ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ నయనా కొల్లి విద్యార్థినులకు, మహిళా అధ్యాపకులకు గర్భాశయ క్యాన్సర్, రొమ్ము కాన్సర్, పిసిఒడి (పాలిసిస్టిక్ ఓవేరియన్ డిసీజ్) పై అవగాహనా కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలను మహిళల్లో సాధారణ హార్మోన్ల రుగ్మత అయిన పిసిఒ, జీవనశైలి మార్పులతో క్యాన్సర్ను నివారించుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్ , ఎన్ సిసి లెఫ్టినెంట్ పావని తదితరులు పాల్గొన్నారు.

## రక్త అవసరాలకు కొత్త పథకంను విరివిగా వినియోగించుకోవాలి

**దుగ్గిరాల,మేజర్ న్యూస్**

కూటమి ప్రభుత్వం రక్త అవసరాలకు 104 ప్రత్యేక నంబరును ప్రవేశపెట్టిందని,భారతదేశంలో రక్త అవసరాలకు 104 ప్రత్యేక నంబరు పేరే బ్లడ్ఆన్కాల్ అనేది సేవ పేరుగా ఉంటుందని ప్రజల అవసరాలకు ఈ నెంబర్కు కాల్ చేసిన తదుపరి 40 కిలోమీటర్ల పరిధిలో నాలుగు గంటల లోపు రోగుల అవసరాలకు రక్తం డెలివరీ అవుతుందంటూ కూటమి నాయకులు అంటున్నారు. అత్యవసర సమయంలో రోగులకు రక్తం బాటిల్కు 450 రూపాయలు, రవాణాకు 100 రూపాయలు ఖర్చు అవుతుందని రక్త గ్రహీతలు విరివిగా వినియోగించుకోవాలని కూటమి నాయకులు కోరుకుంటున్నారు.

## వినతి పత్రాన్ని అందజేసిన సిపిఎం నాయకులు



**పెదకాకాని, మేజర్ న్యూస్ :**

అర్హత కలిగిన ప్రతి కౌలు రైతుకు కౌలు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్కి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, రామిశెట్టి శ్రీనివాసరావు, బొట్టు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన ఏఎన్ యు విసి గంగాధర్ రావు



**ఏ ఎన్ యు/ పెదకాకాని మేజర్ న్యూస్ :**

ఏపీ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్, మీడియా ఓనర్స్ అసోసియేషన్ క్యాలెండర్ను బుధవారం ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ గంగాధర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విచ్చేసిన జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ రత్న శిలామణి, రిజిస్టార్ సింహాచలం, దూరవిద్య డైరెక్టర్ వెంకటేశ్వరరావు,టి ఎన్ టి యు సి నాయకులు రమణ, వికాస్ ప్రెసిడెంట్ ప్రసాద్, సెక్రెటరీ జె.శ్రీను, ట్రెజరర్ నూతక్కి వెంకటేశ్వర్లు, ఏపీ.ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్, మీడియా ఓనర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు నంబూరు రాంబాబు, బుల్లా. మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ పట్టణం లాయర్స్ స్ట్రీట్ నందు స్టార్ డిజిటల్స్ ఫ్లెక్స్ ప్రింటింగ్ నూతన ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మరియు వినుకొండ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**మంగళగిరి, మేజర్ న్యూస్:**




ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్కు మద్దతుగా బుధవారం మంగళగిరి పట్టణంలో నాయకులు ప్రచారం నిర్వహించారు. శ్రీ చైతన్య స్కూలు, నారాయణ కాలేజీ, శ్రీ చైతన్య కాలేజీ, రవీంద్రభారతి స్కూలు అధ్యాపకులు, టీచర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలపాటి రాజేంద్రప్రసాద్కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి విజయం చేకూర్చాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క సమస్య పరిష్కారం అవుతోందన్నారు. గ్రాడ్యుయేట్ సమస్యలను శాసన మండలిలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ వినిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున, మంగళగిరి నియోజకవర్గ టిఎన్టియూసి ప్రధాన కార్యదర్శి గోసాల రాఘవ, వార్డు అధ్యక్ష కార్యదర్శులు కొల్లి వేణు, కారంపూడి శివరామకృష్ణ, సారమేకల గంగాధర్ రావు, చెల్లూరి వీర వెంకట సత్య నారాయణ, పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మహమ్మద్ అరీఫ్, జింక మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం.ఏ ఫలితాలలో అన్ఇండియా 1 ర్యాంకు సాధించిన మాస్టర్మైండ్స్

### మాస్టర్మైండ్స్ అడ్మిన్ అడ్వైజర్ సి.ఏ మట్టుపల్లి మోహన్




గుంటూరు మేజర్ న్యూస్ : ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వారు మంగళవారం ప్రకటించిన సి ఎం ఎ ఫలితాలలో ప్రముఖ విద్యాసంస్థ మాస్టర్మైండ్స్ విద్యార్థులు అఖిల భారత స్థాయిలో ప్రభంజనం సృష్టించారు.సి.ఎం.ఏ ఫైనల్ లో మొదటి 10 ర్యాంకులలో ఆన్ఇండియా 1 ర్యాంకు. 2వ ర్యాంకు. 5వ ర్యాంకు సాధించిన ముగ్గురు విదార్థులతో పాటు ఆన్ఇండియా 50 ర్యాంకులలోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 14 మంది ఉన్నారని మాస్టర్మైండ్స్ అడ్మిన్ అడ్వైజర్ సి.ఏ మట్టుపల్లి మోహన్ తెలియజేసారు. సి.ఎం.ఏ ఇంటర్ లో మొదటి 50 ర్యాంకులలో ఆన్ఇండియా 4వ ర్యాంకు (సౌత్ ఇండియా ఫస్ట్), 10వ ర్యాంకుతో పాటు ఇతర ర్యాంకులు సాధించిన విద్యార్థులు 16 మంది ఉన్నారని మోహన్ తెలిపారు.సి.ఎం.ఏ ఫైనల్, సి.ఎం.ఏ ఇంటర్ ఫలితాలలో ఆల్ ఇండియా మొదటి 10 ర్యాంకులలో 5 ర్యాంకులు మాస్టర్ మైండ్స్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. సి.ఎం.ఏ ఫైనల్, సి.ఎం.ఏ ఇంటర్ ఫలితాలలో ఆల్ ఇండియా మొదటి 50 ర్యాంకులలో 30 ర్యాంకులు మాస్టర్ మైండ్స్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు.

## కెఎల్ యు అధ్యాపకుడికి గ్లోబల్ ఎమ్మినెన్స్ అవార్డు

**తాడేపల్లి,మేజర్ న్యూస్:**




కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లో దూర విద్యా కేంద్రం మరియు ఆన్ లైన్ విధ్యా విభాగం లో ఇన్‌స్ట్రక్షనల్ డిజైనర్ గా పని చేస్తున్న వి.ఎస్. మూర్తి వలివేటి కి గ్లోబల్ ఎమ్మినెన్స్ అవార్డును ఇంటర్నేషనల్ మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ ఫౌండేషన్ (ఐఎంఆర్ ఎఫ్) అనే సంస్థ ప్రదానం చేసినట్లు వర్శిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. రాజశేఖర రావు బుధవారం తెలిపారు. బుధవారం కెఎల్ వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ వర్శిటీ లో ఇన్‌స్ట్రక్షనల్ డిజైన్ రంగంలో వి.ఎస్. మూర్తి వలివేటి అందించిన సేవలను గుర్తించి ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యను సాంకేతికతతో సమ్మిళితంగా రూపకల్పన చేయడంలో, స్వయంగా నేర్చుకునే పాఠ్య సామగ్రి ని అభివృద్ధి చేయడంలో, మరియు డిజిటల్ లెర్నింగ్ మాధ్యమాలను సమర్థవంతంగా ఉపయోగించడంలో వి.ఎస్. మూర్తి వలివేటి విశేషమైన కృషిని గుర్తించి ఇంటర్నేషనల్ మల్టీడిసిప్లినరీ రీసెర్చ్ ఫౌండేషన్ (ఐఎంఆర్ఎఫ్) అనే సంస్థ గౌరవించినట్లు పేర్కొన్నారు. ఈ అవార్డును ఇటీవల విజయవాడలో జరిగిన అంతర్జాతీయ విద్యాదినోత్సవం (2025) సందర్భంగా ఐఎం ఆర్ఎఫ్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ వారు అందజేయగా బుధ వారం వర్శిటీ ప్రాంగణంలో అవార్డు గ్రహీత వి.ఎస్. మూర్తి వలివేటి ని వర్శిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖర రావు, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కే సుబ్బారావు, విధ్యార్థి సంక్షేమ విభాగ ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, దూరవిద్యా కేంద్రం ఆన్ లైన్ విధ్యా విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎం.వి.నరేష్ తదితరులు అభినందించారు.

# జాతీయస్థాయి ఎడ్లబల్ల పోటీలో బాపట్ల జిల్లా ఫస్ట్

## ప్రైజ్ రాయల్ ఎన్ఫీల్డ్ హంటర్ బుల్లెట్ బండి రెడ్డి యూత్ అందజేత

**మాచవరం మేజర్ న్యూస్**

మాచవరం మండలంలోని మొర్జంపాడు గ్రామంలో వేంచేస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి 69 కళ్యాణ మహోత్సవ సందర్భంగా జాతీయస్థాయి ఎడ్లబల్ల ప్రదర్శన పోటీలు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామీణ చెందిన అత్తోట శిరీష చౌదరి శివకృష్ణ చౌదరి ఎడ్ల జత ఎడ్ల జత 3049 అడుగుల దూరాన్ని లాగి మొదట బహుమతి రాయల్ ఎన్ఫీల్డ్ హంటర్ బుల్లెట్ బండి కైవసం చేసుకున్నారు. నంద్యాల జిల్లా నంద్యాల మండలం పెదకొట్టాల గ్రామానికి చెందిన బోర్ రెడ్డి కేశవరెడ్డి, తెలంగాణ రాష్ట్రం హుజూర్నగర్ కి చెందిన సుంకి సురేంద్ర రెడ్డి సాకేత్ రెడ్డి కంబైన్డ్ ఎడ్ల జత 30 10.7 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ బహుమతి హెచ్ఎఫ్ డీలక్స్ హీరో కంపెనీ మోటార్ సైకిల్ కైవసం చేసుకున్నారు. నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం గుంపు మాదన్నల గ్రామానికి చెందిన కుందూరు రామగోపాల్ రెడ్డి 29 35.6 అడుగుల దూరాన్ని లాగి హృదయ బహుమతి 60 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. కడప జిల్లా మైదుకూరు మండలం గ్రామానికి చెందిన కుర్ర వెంకటేష్ యాదవ్ ఎడ్ల జత 28 0 2 అడుగులు దూరాన్ని నాలుగో బహుమతి లాగే 40 వేల రూపాయలు కైవసం చేస్తున్నారు. కడప జిల్లా పొద్దుటూరు మండలం




గురువు రెడ్డి, పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం చెందిన కటకం లక్ష్మణ్ కుమార్ కమాండ్ ఎట్ల చేత 2712.2 అడుగుల దూరంలో లాగి 5వ స్థానం 30 వేల రూపాయలు కైవసం చేసుకున్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం మక్కెన కోటేశ్వరరావు, కృష్ణా జిల్లా ఘంటసాల మండలం ఘంటసాల గ్రామం చెందిన మెగా కృష్ణమోహన్ రెడ్ల జత 26 59 అడుగుల దూరాన్ని లాగి ఆరో స్థానాన్ని 20000 రూపాయలను, ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం గ్రామం మక్కెన కోటేశ్వరావు, కృష్ణాజిల్లా ఘంటసాల మేక కృష్ణమోహన్ కంబైన్డ్ ఎడ్ల జత 20 78 అడుగులు దూరాన్ని లాగే ఏడో స్థానాన్ని 10000 రూపాయలు కైవసం చేసుకున్నారు. ఈ పోటీలకు న్యాయాన్ని నేతలగా పెనుమచ్చ రాధాకృష్ణ శ్రీనివాసరావు వ్యవహరించారు. బహుమతులను కమిటీ వారు అందజేశారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

### రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితంగా పాటించాలని మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ అన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకానిలో రూరల్ ఎస్ఐ వెంకట్ తన సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ వెంకట్ మాట్లాడుతూ యువకులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ప్రభుత్వం ప్రజల రక్షణ కోసమే చట్టాలు రూపొందించిందని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సెల్ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలను అతివేగంగా నడపరాదని, అలా నడిపిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిబంధనలు పాటించని వాహనదారుల వద్ద నుంచి రూ.2535లు జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు.

## ఆలపాటి గెలుపును కోరుతూ ప్రచారం

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

కృష్ణ -గుంటూరు జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం తాడేపల్లిలోని ముగ్గురోడ్ స్కూల్ ,రవీంద్ర భారతి స్కూల్, మున్సిపల్ ఆఫీస్, పోలీస్ స్టేషన్ ,భగవాన్ స్కూల్, అలహాబాద్ బ్యాంక్,తదితర ప్రాంతాలలో విస్తృతం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా తాడేపల్లి టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రావు మాట్లాడుతూ స్టూడెంట్ లీడర్ గా కష్టపడి చదివి పైకి వచ్చిన ఉమ్మడి కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపి ంచాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓటర్లను ఓటర్లను అభ్యర్థించారు. గ్రాడ్యుయేట్ల సమస్యలు ఆలపాటికి తెలుసని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ కేళి వెంకటేశ్వరరావు ఇట్టా భాస్కర్, తాడిబోయిన భాస్కర్, ప్రసాద్, తాడి బోయిన గోపి, తురక దుర్గారావు,జి. నాగేశ్వరరావు, ప్రసాద్,షేక్ రషీద్దిన్, వేల్పూర్ భాగ్యలక్ష్మి,సామ్రాజ్యం ,ఎస్.కె అమీర్ దర్శి హరికృష్ణ,సింహం చలం తదితరులు పాల్గొన్నారు.



## పత్తి పంట పై రైతులకు అవగాహన



**మాచవరం, మేజర్ న్యూస్**

మాచవరం మండలంలోని పిల్లుట్ల రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న డాక్టర్ రాజేష్ సైంటిస్ట్ మాట్లాడుతూ పత్తి పంటలో గులాబీ రంగు పురుగు యాజమాన్యం కొరకు లింగాకర్షక బుట్టలను పెట్టుకోవాలని, 40, 70 మరియు 90 రోజులలో లూరు మార్చుకోవాలన్నారు. ప్రోఫ్ఫెనో ఫాస్ మరియు వేప నూనె కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు వివరించారు. డాక్టర్ రాజమణి సీనియర్ సైంటిస్ట్ మాట్లాడుతూ 4 ప్రత్తి పంటలో సాళ్ళు తర్వాత 1 కంది సాళ్లు ను వేసినట్లయితే అంతర పంటగా మంచి దిగుబడి రైతులు సాధించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగజ్యోతి సైంటిస్ట్ మాట్లాడుతూ రైతులకు ఎరువుల యాజమాన్యం గురించి తెలియజేయడం జరిగింది .ఈ సందర్భంగా పిడుగురాళ్ల వ్యవసాయ సహాయకులు బీ.శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నల్ల తామర పురుగు నివారణకు నీలిరంగు జిగురు. అట్టలను ఉంచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. రామమ్మ, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## వైభవంగా శ్రీ పారుపూడి వీరమ్మ పేరంటాలు తిరునాళ్ళు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండల పరిధిలోని పెనుమూలి. గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీ పారుపూడి వీరమ్మ పేరంటాలు తిరునాళ్ళు ఘనంగా ప్రారంభమ య్యాయి. మూడు రోజులు పాటు జరిగే ఈ తిరుణాళ్లకు తొలిత అయిదు రోజులు పాటు తెనాలి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల్లోని పలు గ్రామాల్లో ఉత్సవమూర్తుల గ్రామోత్సవం నిర్వహించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడి సందడి చేశారు. మంగళ వారం సాయంత్రం బ్రహ్మోత్సవం పూర్తి చేసుకుని పేరంటాల అమ్మ వారు పెనుమూలి గ్రామానికి చేరుకున్నారు .మేళ తాళాలు యువకుల. నృత్యాలతో గ్రామసభ కోలాహలంగా కొనసాగింది. బుధవారం ఉదయం ఆలయ ఆవరణలో పేరంటాలు సమేత సొంతయ్య స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహో త్సవ కార్యక్రమానికి గ్రామములోని భక్తులు మహిళలు ప్రజలు పాల్గొని కళ్యాణ మహోత్సవ ఘట్టాన్ని తిలకించారు .కళ్యాణ 0 అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. చివరి రోజైన గురువారం సాయంత్రం గ్రామంలో సిరి బండి ఊరేగింపు మొక్కుబడులను నిర్వహించి రాత్రి సమయంలో వినోద ప్రదర్శన జరుపనున్నారు. గ్రామంలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా దుగ్గిరాల ఎస్సై ఎస్ వెంకట రవి



ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు..

## శ్రీల ప్రభుపాదులకు విశ్వగురు బిరుదు ప్రదానం



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ఇస్కాన్, హరే కృష్ణ మూవ్ మెంట్ వ్యవస్థాపకులు శ్రీల ప్రభుపాదులకు అఖడా విశ్వ గురువుగా బిరుదు ప్రదానం చేసినట్లు హరే కృష్ణ మూవ్మెంట్, అక్షయ పాత్ర రీజినల్ ప్రెసిడెంట్ వంశీ ధర దాస తెలిపారు. భారతదేశంలో ఎంతో పేరుగాంచిన సనాతన ధార్మిక సంస్థ అఖడా కుంభమేళా సందర్భంగా శ్రీల ప్రభుపాదులకు విశ్వ గురువుగా బిరుదు ప్రదానం చేసిందని, ఈ మేరకు బెంగుళూరు ఇస్కాన్ అధ్యక్షులు మధు పండిత దాస, ఉపాధ్యక్షులు చంచలపతి దాస చేతుల మీదుగా వ్రాత ప్రతిని అందించినట్లు వంశీధర దాస తెలిపారు. శ్రీల ప్రభుపాదుల కు మన సనాతన ధర్మానికి, ఈ ప్రపంచానికి ఎంతో గొప్ప సేవ చేశారని వారి సేవలు ఎప్పటికి మరిచి పోలేనివని పేర్కొన్నారు. శ్రీల ప్రభుపాదులకు విశ్వ గురు బిరుదు ప్రదానంకు కృషి చేసిన బెంగుళూరు ఇస్కాన్ ప్రెసిడెంట్ మధు పండిత దాస, వైస్ ప్రెసిడెంట్ చంచలపతి దాస కు వంశీధర దాస ధన్యవాదాలు తెలిపారు.

## మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చండి గొట్టిపాటి, ప్రతిపాటి



**చిలకలూరిపేట మేజర్ న్యూస్**

మహాశివరాత్రి పండగ కోటప్పకొండ లో జరిగే ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడం కోసం బుధవారం సచివాలయం లోని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొన్న మాజీ మంత్రి, చిలకలూరిపేట శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తో పాటు రాష్ట్ర మంత్రి కొట్టి రవికుమార్, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు పాల్గొని పలు సూచనలు ,సలహాలు చెప్పట్టం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో పల్నాడు జిల్లా ఇంఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎంఎల్ఏ లు అరవింద బాబు, భాష్యం ప్రవీణ్, దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది



**చిలకలూరిపేట మేజర్ న్యూస్**

గోవిందపురం మరియు కమ్మవారిపాలెం గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఐ .మురళి , జిల్లా వనరుల కేంద్రం పల్నాడు డిడిఏ ఎమ్ శివకుమారి, నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు మస్తానమ్మ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్ లో నమోదు చేయించుకోవాలని తెలిపినారు. రిజిస్ట్రేషన్ చేయించుకుని ఫార్మర్ ఐడి వచ్చిన వారికి మాత్రమే 2025-26 నుండి సబ్సిడీలో ఎరువులు విత్తనాలు మరియు పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ లు వర్తిస్తాయి అని తెలిపారు. అలాగే రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలి అని తెలిపినారు. ఎం శివకుమారి మాట్లాడుతూ శనగ లో కాంప్లెక్స్ ఎరువులు బదులు యూరియా,ఎం ఓ పివాడటం వలన అధిక దిగుబడులు వచ్చి గింజ నాణ్యత పెరుగుతుందని తెలిపినారు.తర్వాత రబీలో వేసిన కంది మరియు శనగ పంటలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి టి .శ్రీలత, ఏ ఈ ఓ శ్రీనివాసరావు,గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా నృసింహుని
# తెప్పోత్సవం



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

మాఘ పౌర్ణమి పర్వదినాన్ని పరిష్కరించుకొని బుధవారం ఉండవల్లి కరకట్ట వద్ద కృష్ణానదిపై మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి తెప్పోత్సవం వైభవంగా జరిగింది. తొలుత ఉదయం శ్రీ స్వామి వారు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం వద్ద నుంచి ప్రత్యేక వాహనంపై స్వామివారు మేళ తాళాలతో గ్రామోత్సవంగా సీతానగరం శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంకు చేరుకున్నారు. అనంతరం దేవస్థాన ప్రధాన అర్చకులు దివి అనంత పద్మనాభచార్యులు, మాల్యవంతం శ్రీనివాస దీక్షకులు వైఖానస ఆగమానుసారంగా స్వామివార్లకు విశేష అభిషేకములు నిర్వహించారు. అనంతరం సాయంత్రం దేవస్థానం వద్ద నుంచి స్వామివారు ఊరేగింపుగా ఉండవల్లి కరకట్ట వద్ద కృష్ణానది వరకు చేరుకున్నారు. అనంతరం కృష్ణానదిపై దేవస్థానం అధికారులు ఏర్పాటు చేసిన పంటు (బోటు)పై స్వామివార్లను అధిష్టింపజేసి రంగు రంగు పూలమాలతో శోభాయమానంగా అలంకరించారు. బంగారు గరుడ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేతుడైన నృసింహున్ని భక్తులు దర్శించుకుని తరించారు. ఉండవల్లి కరకట్ట వైపు నుండి ప్రారంభమైన స్వామివార్ల తెప్పోత్సవం, విజయవాడ దుర్గా ఘాట్ వరకు వెళ్ళి, తిరిగి కరకట్టకు చేరుకోంది. అనంతరం స్వామివార్లను ప్రత్యేక వాహనంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంకు చేరుకున్నారు. దేవస్థాన సహాయ కమిషనర్ అన్నపురెడ్డి రామకోటి రెడ్డి పర్యవేక్షించారు.

## పారిశుధ్య పనుల్లో మెరుగైన మార్పు రావాలి

### నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాలి
### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :



గుంటూరు నగరంలో పారిశుధ్య పనుల్లో మార్పు రావాలని, వార్డ్ సచివాలయం వారీగా నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ, డ్రైన్ల శుభ్రం తప్పనిసరిగా జరగాలని, ఇప్పటికే పారిశుధ్య పనులపై పలు ఫిర్యాదులు అందుతున్నాయని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సామవేశ మందిరంలో ప్రజారోగ్య విభాగ అధికారులు, కార్యదర్శులతో పారిశుధ్య పనులు, ట్రేడ్ లైసెన్స్ లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిఎంఓహెచ్ఓ డాక్టర్ పిజె అమృతం, ఎంహెచ్ఓ రవిబాబు, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, వెటర్నరీ సర్జన్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎంహెచ్ఓ ఆనందకుమార్, శానిటరీ సూపర్వైజర్లు ఆయుబ్ ఖాన్, సోమశేఖర్, ప్రజారోగ్య విభాగ సూపరిండెంట్ పోలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేను పరిశీలించిన జెసి

♦ రైతులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేసిన జెసి సూరజ్ ధనుంజయ్



ముప్పాళ్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నార్నెపాడు గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను బుధవారం పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ జి సూరజ్ ధనుంజయ్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా ఆయన తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, అధికారులతో మాట్లాడి నేరుగా రీ సర్వే గ్రామానికి వెళ్లారు. సర్వే జరుగుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీకు ముందస్తు సమాచారం ఇస్తున్నారా, లేదా? అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా అని ఆరా తీశారు. ఇబ్బందులు ఏమీ లేవని, ముందస్తుగా సమాచారం ఇస్తున్నారని,అందరి సమక్షంలోనే రీ సర్వే పక్కాగా నిర్వహిస్తున్నారని రైతులు సమాధాన మివ్వడంతో ఆయన సంతృ వ్యక్తం చేశారు. తహసిల్దార్ భవాని శంకర్, మండల సర్వేయర్ సుధాకర్ లు .. సర్వే నిర్వహిస్తున్న తీరును జేసీకి వివరించారు. గ్రామస్థాయిలో రైతులందరికీ పేర్లు, ఫోన్ నంబర్లతో వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేశామన్నారు. తద్వారా ఏఏ ప్రాంతాలలో సర్వే జరుగుతుందో ఆయా రైతులకు గ్రూపులోను, వ్యక్తిగతంగాను, లికిత పూర్వక సమాచారం, వాయిస్ సందేశం పంపిస్తున్నామన్నారు. గ్రామంలోనూ చాటింపు, మైకు ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని ఆయనకు వివరించారు. వారితోపాటు డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీప్రసాద్, వీఆర్వోలు, సర్వే సిబ్బంది,స్థానిక రైతులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు





**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రభుత్వానికి చెందిన సామాజిక స్థలంలో అక్రమంగా చిల్లర కొట్టు ఏర్పాటు చేస్తున్నారని, ఆక్రమణలు తొలగించాలని కాలనీవాసులు పంచాయతీరాజ్ గ్రామీణ విస్తరణ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందించారు.ఈ అర్జీలో.. కాలనీలో అధికార పార్టీకి చెందిన వ్యక్తి ఏర్పాటు చేస్తున్నాడు. ఈ స్థలంలో అంగన్వాడీ నిర్మించేందుకు అప్పటి పంచాయతీ 2017 లో తీర్మానించింది. 2018లో ఐదు సెంట్ల స్థలముకు గానూ మూడు సెంట్ల లో అంగన్వాడి భవన నిర్మాణం ప్రారంభమైంది. ఫౌండేషన్ లెవెల్ పూర్తికాగానే ఎన్నికలు రావడంతో భవన నిర్మాణం మధ్యంతరంగా ఆగిపోయింది. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చొరవ చూపకపోవడంతో ప్రస్తుతం అది ఆక్రమణకు గురవుతోంది. జాగా ఖాళీగా ఉండటంతో ఉమ్మడి స్థలంలో అక్రమంగా చిల్లర కొట్టు ఏర్పాటు చేస్తున్నాడు. పలువురు ఉమ్మడి స్థలం కదా అని వాదించిన, వినే పరిస్థితిలో వారు లేరు. ప్రభుత్వ స్థలంలో అంగన్వాడి భవన నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో చిల్లర కొట్టు ను తొలగించాలని, అంగన్వాడి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ జక్రయ్య ఈఓ పిఆర్డి కు వినతి పత్రం అందించారు .

# ఆస్తి పన్నుపై వడ్డీ రాయితీ లేదు




**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

ఆస్తి పన్ను బకాయిల పై వడ్డీ రాయితీ లేనందున 2024-25 రెండో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఆస్తి, నీటి, ఖాళీ స్థల పన్నులు చెల్లించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగర ప్రజలు తమ ఆస్తి, ఖాళీ స్థల, నీటి కుళాయి చార్జీలను సకాలంలో చెల్లించాలని, తద్వారా నగరంలో అభివృద్ధి పనులు వేగంగా జరిగేందుకు వీలు కల్గుతుందన్నారు. ఆస్తి పన్నుపై వడ్డీ రాయితీ లేనందున బకాయిదార్లు మార్చి వరకు వేచి ఉండకుండా చెల్లించాలని, ఏప్రిల్ 1 నుండి పన్ను పై వడ్డీ జమ అవుతుందన్నారు. అలాగే ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించడానికి ఫిబ్రవరి నెలాఖరు చివరి తేదీ కనుక సదరు ఫీజులు కూడా సకాలంలో చెల్లించాలన్నారు. పన్నులను జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లోని క్యాష్ కౌంటర్లతో పాటుగా, భారత్ పేటలోని 140 సచివాలయంలోని క్యాష్ కౌంటర్లలో చెల్లించవచ్చున్నారు, త్వరలో క్యూఆర్ కోడ్, డెబిట్, క్రెడిట్ కార్డ్ ల ద్వారా పన్ను చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కావున నగర పాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి మీటర్ చార్జీలు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఇసుక సక్రమంగా అందించేందుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వెల్లడి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



జిల్లాలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అజెండా అంశాలకు సంబంధించి మాట్లాడుతూ జిల్లాలో 06-02-2025 తో ఇసుక త్రవ్వకాలకు అనుమతులు ముగిసిన గుండె మెడ, మున్నంగి , బొమ్ముమవానిపాలెం 14, 15 ఇసుక రీచ్ లలో నిల్వ ఉన్న 39,529 మెట్రిక్ టన్నుల ఇసుకను నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం ప్రజలకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గుండెమెడ 2 ఓపెన్ ఇసుక రీచ్ , బొమ్ముమవానిపాలెంలో పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు వచ్చిన వెంటనే గతంలో నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం బిడ్డింగ్ ద్వారా ఏజెన్సీలను ఎంపిక చేయాలన్నారు. గ్రామం పరిధిలో నోటిఫై చేసిన ఇసుక రీచ్ లో నుండి వ్యక్తిగత అవసరాలకు మాత్రమే ఎద్దుల బండ్లు పై ఇసుకను తీసుకువెళ్లేందుకు అనుమతి ఉందని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, జిల్లా మైన్స్ జియాలజీ అధికారి వెంకటసాయి, జిల్లా ఉప రవాణా కమిషనర్ కె సీతారామిరెడ్డి , జిల్లా భూగర్భజలవనరుల శాఖ డీడీ వందనం, తహశీల్దార్లు సిద్ధార్ధ, డి సీతారామయ్య, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, రిజర్వ్ కన్జర్వేటీవ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఐ.ఐ.టి. మెయిన్స్ ఫలితాలలో గుంటూరు ఎస్.ఆర్. విద్యార్థుల విజయభేరి

















**గుంటూరు, మేజర్ న్యూస్ :** దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐ.ఐ.టి-జె.ఇ.ఇ. మెయిన్స్ (2025) మొదటి విడత పరీక్షలలో గుంటూరు ఎస్.ఆర్.కాలేజి విద్యార్థులు విజయభేరి మోగించారని జనరల్ మేనేజర్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా జరిగిన పత్రికా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వల్లెల నాగసిద్ధార్థ భౌతిక శాస్త్రంలో 100 పర్శంటైల్ సాధించడంతోపాటు మొత్తం మీద 99.97 పర్శంటైల్ సాధించి ఎస్.ఆర్. కాలేజి కీర్తి ప్రతిష్ఠతను జాతీయ స్థాయిలో నిలబెట్టారు అని అన్నారు. డిప్యూటీ జనరల్ మేనేజర్లు గోవర్ధనరెడ్డి, వెంకట రమణలు మాట్లాడుతూ గుంటూరులో ఎస్.ఆర్. విద్యాసంస్థలు స్థాపించిన అతి తక్కువ సమయంలోనే మంచి ఫలితాలు సాధిస్తూ తల్లిదండ్రులు, విద్యార్థులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని అన్నారు. కేవలం గుంటూరు బ్రాంచ్ నుంచి 5గురు విద్యార్థులు 99 పైన పర్శంటైల్ సాధించారని చెప్పారు. అదేవిధంగా 98 పర్సంటైల్ పైన 10మంది విద్యార్థులు, 95 పర్శంటైల్ పైన 50మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. తాడిపత్రి తేజస్ ఉద్భవ్ 99.83 పర్శంటైల్, దేవరగిరి కార్తిక్ సత్య సాయి కుమార్ రెడ్డి 99.37 పర్శంటైల్, కోలిశెట్టి సాయిభవాని సందీప్ 99.36 పర్శంటైల్, కటకం నిఖిల్ 99.24 పర్శంటైల్. బోరుగడ్డ రాజీవ్ చరీష్ 99.14 పర్శంటైల్ సాధించారని చెప్పారు. కోర్డీన్ అరవింద్, జోనల్ మేనేజర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల పట్టుదల, అధ్యాపక , మేనేజ్మెంట్ సభ్యుల సమిష్టి కృషి వల్లే ఇటువంటి గొప్ప విజయం సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్. విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు సంతోష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులకు తమ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలను సాధించాలని ఎస్.ఆర్. విద్యార్థులు ఆ ఘనత సాధిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్లు అప్పిరెడ్డి, అశోక్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సురేష్, అధ్యాపకులు ఎస్. నాగబాబు, మోహన్రావు, రత్నకుమార్ పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన ఆకాష్ ఎడ్యుకేషన్స్







**గుంటూరు మేజర్ న్యూస్ :** నగరంలోని అమరావతి రోడ్ గల ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ కి చెందిన విద్యార్థులు ఆల్ ఇండియా జేఈఈ మెయిన్స్‌లో అత్యుత్తమ ర్యాంకులతో సత్తా చాటారు. అశ్విత 97.45, అఖిల్ 96.60, భార్గవ్ 95.81 పర్సంటేజ్ లతో ర్యాంకులు సాధించగా మరో 15 మంది విద్యార్థులు కూడా వివిధ ప్రాంతాలలోని బ్రాంచిలలో అత్యుత్తమ ర్యాంక్ పర్సంటేజ్ సాధించినట్లు ఆకాష్ గుంటూరు బ్రాంచ్ మేనేజర్ శేషు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, తల్లితండ్రులను, అధ్యాపకులు, కళాశాల యాజమాన్యం అభినందించారు. బ్రాంచ్ స్టార్ట్ చేసిన మూడు సంవత్సరాల లోనే ఇలాంటి ఘన విజయం సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.


# విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

**పి. బాలు (చిన కొండయ్య)**
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



# నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. నరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | | |
|---|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 | షేక్ లాల్ అహ్మద్<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9676743627 | |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | జి.హిరన్మాయి (కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9963343327 | |
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పొన్నూరు రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |






## పేటప్రజలకు ఇబ్బంది కలగకుండా వీధి కుక్కల నియంత్రణకు చర్యలు - బి. శ్రీహరీ బాబు

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్**

దీర్ఘ కాలంగా పట్టణ ప్రజలను ఇబ్బంది పెడుతున్న వీధి కుక్కల సమస్యకు ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు చెక్ పెట్టారు. మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు చూపిన ప్రత్యేక చొరవతో బుధవారం నాడు పట్టణ ప్రజలకు వీధి కుక్కల బారి నుండి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్నేహ యానిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ హర్యానా వారి ఆధ్వర్యంలో యానిమల్ బర్త్ కంట్రోల్,యాంటీ రేబీస్ కార్యక్రమాన్ని పట్టణంలోని పురుషోత్తమ పట్నం,శాంతి నగర్,సుభాని నగర్, సుబ్బయ్య తోట తదితర ప్రాంతాల్లో చేపట్టారు. ఏజెన్సీ వారు పట్టుకున్న వీధి కుక్కలను పై అధికారుల సూచనల మేరకు కుక్కల సంతాన నిరోధానికి, అలాగే యాంటీ రేబీస్ టీకాలు

వేసేందుకు ఒంగోలు తరలించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీ హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానటరీ ఇనస్పెక్టర్లు రమణరావు, సునీత,మేస్త్రీలు,సచివాలయ సెక్రటరీ లు పర్యవేక్షించారు.

# రైస్ మిల్లులో రేషన్ బియ్యం

## -6ఏ కేసు నమోదు



**నూజెండ్ల మేజర్ న్యూస్:**

మండలంలోని కొత్త నాగిరెడ్డిపల్లి గ్రామంలోని రైస్ మిల్లులో రెవెన్యూ అధికారుల బుధవారం జరిపిన దాడులలో 527 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం 6A కేసు నమోదు. విను కొండ సివిల్ సప్లై గోదాంకు తరలింపు. ఇంచార్జ్ డిఎస్ఓ సుశీల, మండల తహసిల్దార్ జి.రమేష్ కుమార్, డిటి బాల వెంకటేశ్వర్లు, విఆర్వో ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటికి ఓటేసి అత్యధిక మెజార్టీతోగే గెలిపించాలి

### రాష్ట్ర కార్యదర్శి బి. సుబ్బారావు.



**చిలకలూరిపేట మేజర్ న్యూస్**

అలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి రాష్ట్ర కార్యదర్శి బీమవరపు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లా రావు ఆదేశానుసారం చిలకలూరిపేట పట్టణంతో పాటు మూడుమండలాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కృష్ణా,గుంటూరు ఉమ్మడి జిల్లాలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేస్తున్నారని తమ అమూల్యమైన ఓటును అలపాటి రాజేంద్రప్రసాద్ కు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలపాటి రాజేంద్ర ప్రసాద్ కు ఓటు వేయాలని కోరుతూ ఆయా గ్రామాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను కూడా ఓటు అభ్యర్థించాలని కార్యకర్తలను కోరారు.

## సరస్వతి నిలయంలో విరగ బూసిన మందారాలు..

దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్నత పాఠశాల ఓ ప్రత్యేకతను చాటుకుంటుంది .బాలికోన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తుండగా మరోవైపు విద్యార్థునులు కూడా ఉన్నత విద్యను అభ్యసించేం దుకు ఉపాధ్యాయులు బోధించే విద్యా విధానమును అందిపించుకుని ఉన్నత చదువులు కోసం విశేషంగా కృషి చేస్తూ పాఠశాలకు గుర్తింపును తెచ్చి పెడుతున్నారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదనిపిస్తుంది .పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ .శోభా దేవి నేతృత్వంలో ఉపాధ్యాయుల బృందం సమిష్టిగా కృషి చేస్తూ పాఠశాల అభివృద్దే. ధ్యేయంగా ముందుకెళుతూ విద్యార్థునులను అదే రీతిలో తీర్చిదిద్దటం విశేషం. ఉపాధ్యాయులు కేవలం బిల్లుకి బెల్లికే పరిమితం కాకుండా ప్రతి అంశాన్ని కూలంకషంగా చర్చించి విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను పలువిధాలుగా తీర్చి దిద్దుతున్నారు. గ్రామంలోని ఎన్నారైలు ,దాతల సహకారంతో పాఠశాల. లో కొరత లేకుండా విద్యార్థు నులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవడంలో పాఠశాల ఉపాధ్యాయులు కూడా పోటీ పడటం పలువురిని ఆకర్షిస్తుంది. పాఠశాలలో కొన్ని కొన్ని సౌకర్యాలు ను ఏర్పాటు చేయడంతో పాటు నేను సైతం అంటూ పాఠశాల ఉపాధ్యాయిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర రాజధాని అభివృద్ధి కి.పాఠశాల హెచ్ఎం ఎస్ శోభ దేవి ఆధ్వర్యంలో దాతృత్వం చాటుకోడం చెప్పుకోదగ్గ విషయం. పాఠశాలలో జరిగే ప్రతి కార్యక్రమంలోను విద్యార్థునులను పాలుపంచుకునే విధంగా తీర్చుతూ మండల స్థాయిలో అత్యధిక మార్కులు పొందే దిశగా విద్యార్థును జిల్లా స్థాయిలో స్పోర్ట్స్ ,డిబేట్ కాంపిటేషన్ ,డ్రాయింగ్ , స్కాట్ తదితర వాటిల్లో పాల్గొనే విధంగా తీర్చిదిద్దుతున్నారు. పాఠశాల ఆవరణ చుట్టూ వివిధ రకాల మొక్క లను పెంచుతూ నర్సరీ ఉట్టిపడే విధంగా రకరకాల పూల చెట్లను సాగు చేస్తున్నారు.



# ఉత్సాహభరితంగా సౌత్ జోన్ టోర్నమెంట్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లు

### -తొలి మ్యాచ్ లో తమిళనాడు జట్టుపై కేరళ జట్టు విజయం -రెండో మ్యాచ్ లో ఆంధ్రా-తెలంగాణ జట్టుపై కర్ణాటక జట్టు విజయం

మంగళగిరి, మేజర్ న్యూస్:

విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్ మరియు అకౌంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నవులూరు ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ –2025 లో భాగంగా మూడో రోజు జరిగిన రెండు సెమీ ఫైనల్ మ్యాచ్ లు ఆద్యంతం ఆసక్తిగా సాగాయి. తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ తమిళనాడు, కేరళ జట్ల మధ్య జరుగగా, రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ ఆంధ్ర – తెలంగాణ రాష్ట్రాల జట్టు, కర్ణాటక రాష్ట్ర జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కేరళ, కర్ణాటక జట్లు సెమీ ఫైనల్ మ్యాచ్ ల్లో విజేతలుగా నిలిచి ఫైనల్ కు చేరడం విశేషం. కేరళ, తమిళనాడు జట్ల మధ్య తొలి మ్యాచ్ జరిగింది. తొలుత టాస్ గెలిచిన కేరళ ఫీల్డింగ్ ను ఎంచుకుంది. బ్యాటింగ్ కు దిగిన తమిళనాడు టీం నిర్దేశిత 20 ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టపోయి 172 పరుగులు చేసింది. బ్యాట్స్ మెన్ వేదాంత్ భరద్వాజ్ ఈ మ్యాచ్ లో కూడా తన అద్భుతమైన ఫామ్ ను కొనసాగిస్తూ 56 బంతుల్లో ఆరు ఫోర్లు, నాలుగుసిక్స్ లతో 81 రన్స్ చేశారు. అంకిత్ మిశ్రా మూడు ఓవర్లలో 32 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్ కు



దిగిన కేరళ జట్టు కేవలం 17.4 ఓవర్లలో భారీ లక్ష్యాన్ని ఛేదించి గెలుపొందింది. కేరళ బ్యాట్స్ మెన్ సచిన్ సురేష్ కేవలం 39 బంతుల్లోనే అయిదుఫోర్లు, మూడు సిక్స్ లతో 62 పరుగులు చేయగా, ఎంఎస్ అఖిల్ 28 బంతుల్లో నాలుగు ఫోర్లు, నాలుగు సిక్స్ లు కొట్టి 55 పరుగులు చేసి మ్యాచ్ ను విజయపథం వైపు నడిపించారు. తమిళనాడు బౌలర్ విఘ్నేష్ నాలుగు ఓవర్లలో 20 రన్స్ ఇచ్చి రెండు వికెట్లు తీశారు. మధ్యాహ్నం ఆంధ్రా– తెలంగాణ వర్సెస్ కర్ణాటక మధ్య జరిగిన మ్యాచ్ లో తొలుత కర్ణాటక టాస్ నెగ్గి ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ జట్టు లో బ్యాట్స్ మెన్ ఎస్. తరుణ్ 28 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి 36 పరుగులు చేశారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ జట్టు ను పరుగులు చేయనీయకుండా ఎప్పటికప్పుడు వికెట్లు తీస్తూ కర్ణాటక టీం స్కోర్ ను కట్టడి చేసింది. కర్ణాటక బౌలర్లు ఏఎం. కిరణ్ నాలుగు ఓవర్లలో 28 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీయగా, అర్జున్ గౌడ మూడు వికెట్లు తీసి 38 పరుగులు ఇచ్చారు. ఈ క్రమంలో బ్యాటింగ్ కు దిగిన కర్ణాటక టీం మరో 15 బంతులు మిగిలి ఉండగానే 17.3 ఓవర్లలో నిర్ధేశిత లక్ష్యం ఛేదించి విజయం సాధించింది. కర్ణాటక టీంలో బ్యాట్స్ మెన్ జె.సుచిత్ 38 బంతుల్లో ఏడు ఫోర్లు, మూడు సిక్స్ లతో 64 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచారు. ఆంధ్రా–తెలంగాణ జట్టులో కె.భీమా రావు మూడు ఓవర్లలో 29 పరుగులు సమర్పించుకొని రెండు వికెట్లు తీశారు. కాగా సెమీఫైనల్ మ్యాచ్ లో గెలిచిన కర్ణాటక, కేరళ టీం ల మధ్య గురువారం ఫైనల్ మ్యాచ్ జరగనుంది.